
అమీర్‌పేట కనకదుర్గ ఆలయంలో చండీ పరమేశ్వరీదేవిగా అమ్మవారు


అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ దేవిగా రాజరాజేశ్వరీదేవి


స్కంద మాతగా దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


స్కందమాత అలంకరణలో శ్రీనగర్‌కాలనీ భ్రమరాంబ మల్లిఖార్జున అమ్మవారు


అమ్మవారి పూజలో పాల్గొన్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నేత నవీన్ యాదవ్, నిర్వాహకులు


కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ టి.మహేశ్వరి


ఫిలింనగర్ బీజేఆర్‌నగర్‌లో పూజాధికాలు నిర్వహిస్తున్న 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు


జీటీఎస్ కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి వి.శ్రావణి యాదవ్, పాల్గొన్న ఆలయ ఈఓ సుధాకర్, సత్యం యాదవ్, బీవీఎస్ చౌదరి

# శైలిపుత్రి ప్రణమామ్యహం

దేవీ శరన్నవరాత్రి వేడుకలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని స్కందమాతగా అలంకరణ చేశారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, కనకదుర్గ ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఈవోలు శేఖర్, అంబుజ, నరేందర్‌రెడ్డి, బల్కంపేట ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, హన్మంతరావు, అశోక్ యాదవ్, సంతోష్ పాల్గొన్నారు. లక్ష్మీనరసింహ నగర్, ఎల్లారెడ్డిగూడ, యాదగిరి నగర్‌లోని దుర్గామాత మండపాల వద్ద జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నేత వి.నవీన్ యాదవ్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.

యూసుఫ్‌గూడ/బంజారాహిల్స్/బేగంపేట/అమీర్‌పేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)


ఆనంద్‌నగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్లో దాండియా ఆడుతున్న యువతులు, మహిళలు


సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కొలను లక్ష్మి


లలితాదేవి అలంకరణలో కట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మవారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరాలు

బోరబండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బోరబండ డివిజన్‌లోని పలు చోట్ల ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలను నిర్వహించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాల్లో 600 మందిని వైద్యులు పరీక్షించారు. బోరబండ సైట్-3, బలహీనవర్గాల కాలనీ, సాయిబాబా నగర్, పెద్దమ్మ నగర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాలను కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్‌తో కలిసి ఆయన సందర్శించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ సేవకుడు డా.కొల్లం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బి.అశోక్, వివిధ బస్తీల నాయకులు కె.శివకుమార్, ఎం.డి. యూసుఫ్, మోహనాచారి, శిల్పి, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## బస్తీల్లో కనీస వసతుల కల్పనకు కృషి

బోరబండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బోరబండ బస్తీల్లో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తెలిపారు. స్వరాజ్ నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.అశోక్, సత్యనారాయణరావు, రజీ, అనిల్, రజాక్, రవికుమార్, రవివర్మ, గోపీ, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.


రాజేష్ కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న నర్సింగ్ రావు

## ఓల్డ్ సుల్తాన్ నగర్ అధ్యక్షుడిగా రాజేష్ కుమార్

ఎర్రగడ్డ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్ నగర్ బస్తీ సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికలు జరిగాయి. 137 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవికి యల్లేశ్వర్, ప్రభాకర్, రాజేష్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీవాణి పోటీ పడ్డారు. ఆర్.ప్రభాకర్‌పై ఎ.రాజేష్ కుమార్ ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందారని ఎన్నికల అధికారి పోతురాజు నర్సింగ్‌రావు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో వినయ్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, చంద్రశేఖర్, శివకుమార్, నిఖిల్, నవీన్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సామాజిక వర్గానికే టిక్కెట్ కేటాయించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వారికే టిక్కెట్లు ఇవ్వాలని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా బీసీలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ సామాజిక వర్గానికి 40 వేల ఓట్లు ఉన్నాయని, అత్యధిక మెజార్టీతో రామ్మోహన్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు ఇందూరి తిరుపతి పటేల్, కోట్ల వినోద్ పటేల్, ఉప్పు సత్యనారాయణ పటేల్, రమేష్ పటేల్, అరుణాపటేల్, చికోటి కవితాపటేల్ పాల్గొన్నారు.

## పూల పండుగ.. అతివలు మురవగా..

బోరబండ/యూసుఫ్‌గూడ/బంజారాహిల్స్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీఆర్ హిల్స్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్సీ రవీందర్‌రావు, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ హాజరయ్యారు. పాల్గొన్న మహిళలకు దసరా కానుక అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, మాగంటి గోపీనాథ్ కూతుళ్లు అక్షర, దిశిర, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు పావనిగౌడ్, లావణ్య, స్థానిక నాయకులు కె.నాగరాజు, వినోద్ కుమార్‌గౌడ్, అరుణ్ కుమార్, సయ్యద్ బషీర్, అబ్దుల్ ఘనీ, కె.ఎస్.రెడ్డి, రాకేష్ క్రిస్టఫర్, ధనుజ, స్రవంతి పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల అస్తిత్వం బతుకమ్మ పండుగని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. శనివారం రాత్రి మహమూద్ ఫంక్షన్‌హాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో వారు మాట్లాడారు. అనంతరం మహిళలందరికీ బతుకమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, నర్సింగ్ దాస్ పాల్గొన్నారు.


యూసుఫ్‌గూడలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు అభివాదం చేస్తున్న మాగంటి సునీతగోపీనాథ్


ఎస్పీఆర్ హిల్స్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు దసరా కానుకలు అందజేస్తున్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్


డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డిని అభినందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఏఐసీసీ కేకేసీ జాతీయ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి

పంజాగుట్ట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) కాంగర్ కర్మచారి కాంగ్రెస్(కేకేసీ) జాతీయ కో-ఆర్డినేటర్‌గా జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్‌కు చెందిన ఏపీ యూత్ కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఏఐసీసీ కేకేసీ చైర్మన్, ఎంపీ ఉదిత్ రాజ్ నియామక ఉత్తర్వు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.


షేర్ డబ్బులు పంపిణీ చేస్తున్న నేతలు

## షేర్ అమౌంట్ పంపిణీ

బంజారాహిల్స్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డునెంబర్.12లోని ఎన్‌బీటీ నగర్‌లో ఆదివారం కల్లుగీత సహకార సంఘం బంజారాహిల్స్ సమావేశం జరిగింది. బంజారాహిల్స్ టీసీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలరాజు, ప్రధానకార్యదర్శి వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్ 186 మంది టాపర్లు, నాన్ టాపర్లు, సభ్యులకు షేర్ అమౌంట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రెండు నెలల నుంచి సభ్యులకు షేర్ డబ్బులు పంపుతున్నామని దసరా నుంచి మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ సమావేశానికి ముగ్గురు డైరెక్టర్లు హాజరయ్యారని పేర్కొన్నారు. కల్లు దుకాణాలను వెంటనే తెరిపించాలని ఇప్పటి నుంచి కల్లు దుకాణాలను తామే నడిపించుకుంటామని తెలిపారు.

## రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి, తలసీమియా వ్యాధిగ్రస్థులకు రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అమ్మ స్వచ్ఛంద సేవా సమితి సేవ్ లైఫ్ ప్రాజెక్ట్ లీడర్ వినయ్ మోహన్ పిలుపునిచ్చారు. సమితి ఆధ్వర్యంలో ఆదివారం వెస్ట్ శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన 55వ రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్థానికులకు రక్తదానంపై అవగాహన కల్పించారు. 57 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నామని సమితి అధ్యక్షుడు శ్రీనివాస ప్రసాద్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు జగన్, భార్గవి, కృష్ణ కుమార్, గిరి, వాలంటీర్లు అనూష, లావణ్య, సాహితీ, సుమలత, వీరాంజనేయులు, వెంకటేష్, మణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ అనంతరం అభ్యర్థిని ప్రకటిస్తాం

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉప ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం అభ్యర్థిని ప్రకటించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గతంలోనూ ఇదే విధానాన్ని బీజేపీ అవలంబించిందని జూబ్లీహిల్స్ విషయంలోనూ అదే జరుగుతుందని తెలిపారు. ఎల్లారెడ్డిగూడ నాగార్జున కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ప్రధాన మంత్రి మోదీ మన్‌కి బాత్‌లో పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులకు సుమారు రెండు కోట్ల విలువ చేసే ఉచిత పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో దివ్యాంగులకు, మహిళలకు, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, జె.కీర్తిరెడ్డి, ప్రేమ్‌కుమార్, రావుల చందర్, బంగారు ప్రశాంత్, గంగరాజు, ప్రశాంత్, మోహన్‌రెడ్డి, అనంతలక్ష్మి, తుంగళపల్లి లక్ష్మణ, వెంకటేష్, కాట్రాజ్, బండపల్లి చంద్రమోహన్, గాంధీ, పల్లె నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వాక్‌థాన్



వాక్‌థాన్ ప్రారంభోత్సవంలో బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్

బంజారాహిల్స్/హైటెక్‌సిటీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు వద్ద వాక్‌థాన్ నిర్వహించారు. బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, కార్డియాలజికల్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ గోకుల్‌రెడ్డి వాక్‌థాన్ ప్రారంభించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ నడక, వ్యాయామానికి సమయం కేటాయించాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ జనపాటి, డాక్టర్ సందీప్ పాల్గొన్నారు. మాదాపూర్ హైటెక్ సిటీలోని మెడికవర్ ఆస్పత్రి నిర్వాహకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మాదాపూర్ ఏసీపీ కె.చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. గుండె చెకప్ ప్యాకేజీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ గుండెను ఆరోగ్యకరంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి చీఫ్ బిజినెస్ అధికారి మహేష్ డెగ్లూర్కర్, సెంటర్ హెడ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడీల తొలగింపు రాజ్యాంగ వ్యతిరేకం

పంజాగుట్ట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి అనే డిమాండ్ రాజ్యాంగ వ్యతిరేకమని లంబాడీ పొలిటికల్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, బహుజన రాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు లాలూ నాయక్ రమావత్ అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలనే దుష్ప్రచారాలు-వాస్తవ పరిస్థితులు, 50 సంవత్సరాల రిజర్వేషన్లు- విద్యా, వైద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు అనే అంశంపైన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాపురావు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. వారిపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితాలో ఉన్న తెగలలోని వారందరూ ఆదివాసులేనని అన్నారు. కొంతమంది రాజకీయ నిరుద్యోగులు లంబాడీలు, ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఐటీడీఏల ద్వారా వేల కోట్ల రూపాయలను ఆదివాసీ, గోండుల కోసం ఖర్చు పెడుతున్నా వారు ఎందుకు అభివృద్ధి చెందడం లేదని గిరిజన సంఘం అధ్యక్షుడు ముడావత్ ధర్మానాయక్ ప్రశ్నించారు. లంబాడీలు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని లంబాడీ ఆత్మగౌరవ వేదిక నాయకుడు రవీందర్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ పవార్, న్యాయవాది కృష్ణానాయక్, ఓయూ జేఏసీ నాయకుడు సురేష్ నాయక్, హన్మంతు నాయక్, ధర్మానాయక్, శైలజ, అశోక్ పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వరకు పబ్ కార్యకలాపాలు

● నలుగురి అరెస్టు

బంజారాహిల్స్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాణాకు అనుకొని పబ్‌లో అర్ధరాత్రి 3 గంటల వరకు తెరిచి ఉంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండడంతో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.36 లోని ఎన్‌ఓల్ పబ్ ఈనెల 27న అర్ధరాత్రి 3 తర్వాత కూడా కార్యకలాపాలు సాగిస్తుంది. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పబ్‌పై కేసు నమోదు చేసి మేనేజర్లు చిలంకుర్తి శంకర్, వీరగోని వంశీ, బొన్నర్ల మహబూబ్, సూర్యకిరణ్‌ను అరెస్టు చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

వెంగళరావునగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దేదీప్యవిజయ్ అన్నారు. వెంగళరావునగర్‌కాలనీ ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు పనులను ఆమె ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అర్జున్, ధనుంజయరెడ్డి, ఈ.నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు బి.బాలకృష్ణ, పి.బాలు పాల్గొన్నారు.

## నిమ్స్ వైద్యురాలు పదవీ విరమణ

నిమ్స్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో క్లినికల్ ఫార్మా కాలేజ్ విభాగాధిపతిగా 30 ఏళ్లపాటు పనిచేసిన డా.పి.ఉషారాణి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బీరప్ప ఆదివారం సత్కరించారు. కార్యక్రమంలో నిమ్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనందమానందమాయె

## డబుల్ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం ● కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం

రసూల్‌పురా జోపిడి సంఘం బస్తీలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం





రసూల్‌పురా జోపిడి సంఘం బస్తీలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రసూల్‌పురా జోపిడి సంఘం బస్తీ డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ విజయవంతం కావడంతో అటు లబ్ధిదారుల కళ్లలో ఆనందం, ఇటు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిశాయి. అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానన్న సంతోషం స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని రసూల్‌పురా నారాయణ జోపిడి సంఘం బస్తీలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది. నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, నిధుల కొరత కారణంగా నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. అయితే స్థానిక శాసనసభ్యురాలు లాస్య నందిత హఠాన్మరణంతో ఉప ఎన్నికలు రావడం, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎన్.శ్రీగణేశ్ విజయం సాధించి, అసెంబ్లీలో కాలు పెట్టడం జరిగింది. నారాయణ జోపిడి సంఘం బస్తీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయిందని, ప్రత్యేక నిధులు కేటాయించి లబ్ధిదారుల సొంతింటి స్వప్నం సాకారం చేయాలంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి సహా, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు ఎమ్మెల్యేకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించి, లబ్ధిదారులకు ఇళ్లు కేటాయిస్తానని తాను ఉప ఎన్నికల్లో హామీ కూడా ఇచ్చానని, ఎన్నికల హామీ నెరవేర్చే అవకాశం కల్పించాలంటూ వారిని పదే పదే కోరారు. దాంతో ప్రభుత్వ పెద్దలు స్పందించి, నిధులు కేటాయించారు. ఫలితంగా గడిచిన కొద్ది కాలంగా నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.

| | |
|---|---|
| మొత్తం బ్లాకులు | 5 |
| మొత్తం ఇళ్లు | 288 |
| మొత్తం వ్యయం | ₹22 కోట్ల 32 లక్షలు |

తాజాగా శనివారం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మదమల్లికార్జున్‌లు అతిథులుగా హాజరయ్యారు. లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఎట్టకేలకు తమ సొంతింటి కల నెరవేరిందని నిరుపేదలైన లబ్ధిదారుల పడుతున్న ఆనందం అంతా ఇంతా కాదు. మరోవైపు ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో తొలిసారిగా డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రారంభోత్సవం జరగడంతో అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. నిరుపేదలు అధికంగా ఉన్న రసూల్‌పురా ఏరియాలో చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల తమ పార్టీకి మరింత బలం పెరుగుతుందని వారు సంబురాలు జరుపుకున్నారు.

### మంత్రుల సహకారం అపారం : శ్రీగణేశ్

ఇళ్ల నిర్మాణానికి పూర్తి వెన్నుదన్నుగా నిలిచి అధికారులతో మాట్లాడి నిధులు ఇప్పించిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా నేను ఇచ్చిన హామీని ప్రభుత్వ సహకారంతో నెరవేర్చుకోగలిగాను. ఇళ్లు పంపిణీ చేసినందుకు సంతోషంగా ఉంది. కంటోన్మెంట్‌లోని స్థలాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం మాకు గగనంగా మారింది. ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తీసుకుని రక్షణ శాఖ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పిస్తే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సాధ్యమవుతుంది.



ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తదితరులు

## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

బౌద్ధనగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి శ్రీనివాస్‌నగర్‌లో శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని వైభోవంగా నిర్వహించారు. ఆలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన ఈ కల్యాణోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్, ఛైర్మన్ బసవ రాజు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం మా ఘనతే

● బీఆర్ఎస్ నేతల వెల్లడి

సికింద్రాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణ జోపిడి సంఘం బస్తీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం తమ ఘనతేనని బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గజ్జెల నాగేష్, కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యురాలు నళిని కిరణ్, బోయినపల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్‌లు తెలిపారు. కొత్తగా తామేదో నిధులు మంజూరు చేసి ఇళ్లు కట్టించినట్టు.. సొమ్మొకడిది, సోకొకడిది మాదిరిగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని విమర్శించారు. ఆదివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, దివంగత శాసనసభ్యుడు జి.సాయన్నల చొరవ వల్లనే ఇళ్ల నిర్మాణానికి నిధుల కేటాయింపు, నిర్మాణం జరిగిందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం వల్ల రసూల్‌పురా సిల్వర్ కంపౌండ్, మారేడుపల్లి, మడ్‌ఫోర్టు, నారాయణ జోపిడి సంఘం బస్తీల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రాజెక్టులు చేపట్టినట్టు వెల్లడించారు.



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో శ్రీచండీదేవి అలంకారంలో అమ్మవారు



అమ్మవారిని దర్శించుకున్న సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్



మహారాష్ట్ర కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్



సీతాఫల్‌మండి: మహాచండీ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు



బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న జంపన ప్రతాప్

# వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో పలు ఆలయాల్లో దేవీ శరన్నరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. సీతాఫల్‌మండి కనకదుర్గ సమేత ఉప్పలమ్మ ఆలయంలో నిర్వహించిన చండీహోమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ ముఖ్యఅతిథిగా పూజలు చేశారు. ఆలయచైర్మన్ బొగ్గుల కృష్ణ, ప్రతినిధులు అశ్విన్, శేఖర్, సాయన్న, జీవీ కృష్ణ, నాయకులు సుంకు రామచందర్, పాకసాయి తదితరులు పాల్గొన్నారు. మధురానగర్‌కాలనీ బంగారు మైసమ్మ ఆలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఆలయ ఛైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌లు అమ్మవారికి పూజలు చేశారు. బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయంలో అమ్మవారు మహాచండీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయచైర్మన్ కొట్టె ధరణీధర్ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోగా ప్రధానార్చకులు శ్రీనివాసుపంతులు, సాయిపంతులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. బౌద్ధనగర్ ఎస్ఎంఆర్ కాంప్లెక్ వద్ద మాజీ కార్పొరేటర్ కందినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో స్థానిక కార్పొరేటర్ కందిశైలజ, శ్రీకాంత్‌లు పూజలు చేశారు. న్యూఅశోక్‌నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్‌లు అమ్మవారికి పూజలు చేశారు. చిలకలగూడ నాగదేవత ఆలయంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, ప్రధానకార్యదర్శి సాదం బాలరాజ్‌యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. మేడిబావి పోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయచైర్మన్ పరికిబండ కళాప్రకాశ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



మధురానగర్‌కాలనీ బంగారు మైసమ్మ ఆలయంలో సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్



బౌద్ధనగర్‌లో మాజీ కార్పొరేటర్ కందినారాయణ ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో ప్రత్యేక పూజలు చేస్తున్న స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, శ్రీకాంత్ తదితరులు

### పద్మారావునగర్‌లో

బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలోని మండపాలు, ఆలయాల్లో నిర్వాహకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. డివిజన్‌లోని జబ్బార్ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ అసోసియేషన్, మెట్లబావి వద్ద గల ఎర్రపోచమ్మ దేవాలయం, బండమైసమ్మనగర్ అమ్మవారి దేవాలయం, పద్మారావునగర్‌లోని పోల్‌బాల్ హనుమాన్ దేవాలయాల్లో ఆదివారం నవరాత్రి ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.నిర్వాహకులు తలసానిని సత్కరించారు. ఎమ్మెల్యే వెంట వెంకటేశన్‌రాజు, ప్రేమ్‌కుమార్, అంబులెన్స్ సురేశ్, మహేందర్‌గౌడ్, కొత్తూరు వెంకట్, జనార్దన్,రంజిత్‌లు ఉన్నారు.

### బోయినపల్లిలో

బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారు ఆదివారం రాజరాజేశ్వరి విశేషాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, దుర్గేష్, పుట్టి నర్సింహా, రామారావు, నరేందర్, శ్రీకాంత్ మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



న్యూఅశోక్‌నగర్‌లో అమ్మవారి మండపంలో పూజలు చేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్



బొల్లారంలోని తోట ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ప్రధాన అర్చకుడు, మహేష్ దంపతులు



తుకారాంగేట్: దుర్గామాత అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు క్యూ కట్టిన భక్తులు



న్యూ బోయిగూడలో దుర్గామాత అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న పట్నం రాజు, బాలు, చింటు, మధు తదితరులు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరంలో పాల్గొన్న బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పేదప్రజలు, మధ్యతరగతి వారు ఉచితంగా నిర్వహించే వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తెలిపారు. నరేంద్ర మోదీ జన్మదిన దినోత్సవాల్లో భాగంగా సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్శీగుట్ట న్యూఅశోక్‌నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం మహంకాళి సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి మద్దెర శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని భరత్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటరమణి, రవిప్రసాద్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్, ఉపాధ్యక్షులు కనకట్ల హరి, బండపెల్లి సతీష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చర్ చికిత యువతకు స్ఫూర్తి

● ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రపంచ యూత్ ఆర్చరీ చాంపియన్ తానిపర్తి చికిత యువతకు స్ఫూర్తి ప్రదాత అని బీజేపీ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ఆమెను అభినందించారు. ఆదివారం మహేంద్రహిల్స్‌లోని కొమరయ్య కార్యాలయంలో ఆయన్ని చికిత మర్యాదపూర్వకంగా కలిసింది. చికితను ఘనంగా సత్కరించిన కొమరయ్య ఆమెకు పల్లవి ఫౌండేషన్ తరఫున రూ.1 లక్ష చెక్‌ను అందించారు. పట్టుదల, కృషి ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని చికిత నిరూపించిందని కొమరయ్య అన్నారు.

## నిత్యావసరాలు అందజేత

చిలకలగూడ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రైల్వే బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పేద బ్రాహ్మణుడికి నిత్యావసర వస్తువులు అందజేశారు. పేరు బహిర్గతం చేయడానికి ఇష్టపడని దాత ఆర్థిక సహాయంతో కార్యక్రమం చేపట్టినట్టు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద విద్యార్థులకు సహాయ, సహకారాలు అందజేస్తూ పేద బ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు ప్రతినిధి ఎం.కామేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు వాసుదేవరావు, కేవీఎస్ ప్రసాద్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాలు

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి మోండా డివిజన్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ కమాన్ వద్ద కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆయన సతీమణి హాజరయ్యారు. డివిజన్‌లోని కాలనీలు, బస్తీల నుంచి మహిళలు తరలివచ్చి ఆనందంగా ఆడుతూ, పాడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంతం నరేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు తిరుమలగిరిలో..

బతుకమ్మ సంబరాలు సోమవారం(నేడు) నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశామని లాల్‌బజార్ మహంకాళి దేవాలయం సేవాకమిటీ అధ్యక్షుడు మురళీముదిరాజ్ ఆదివారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. నిమజ్జనానికి నీటి కుంటను కూడా ఏర్పాటు చేశామన్నారు. తిరుమలగిరి లాల్‌బజార్, పెరుమాళ్ హట్స్, శాస్త్రీ నగర్, లాల్‌బజార్ మార్కెట్ తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంబరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధు, రాజేందర్ సింగ్, దుర్గప్ప, అశోక్‌లు పాల్గొన్నారు.



వేదికపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు



రాణిగంజ్ మినిస్టర్ రోడ్డులోని పాల్‌దాస్ ఆస్పత్రిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎస్పీహెచ్ఓ డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రుతి ఇతర సిబ్బంది

## సత్కారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఎంపికైన గాలి రాహుల్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.గాలి వినోద్ కుమార్ ఆదివారం తార్నాకలోని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఇన్‌చార్జి డా. చంద్రకాంత్, కోశాధికారి మురళి, పల్లెర్ల మైసయ్య, దొంత బాబు, హైకోర్టు న్యాయవాది చంద్రకళ, పరివర్తన, వినూత్న తదితరులు పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి



## అనాథలకు అన్నదానం

పద్మారావునగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్నేళ్లుగా ఫుట్‌పాత్‌పై దుర్భర జీవనం గడుపుతూ ఆకలితో అలమటిస్తున్న అనాథలు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రతి నెలా రెండవ, నాలుగవ ఆదివారాల్లో సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దానితో పాటుగా అన్ని మతాలకు చెందిన పండుగలకు, స్వాతంత్ర్య దినోత్సవం వంటి ప్రత్యేక దినాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## 'జర్నలిస్టులు, ఉపాధ్యాయులకు సన్మానం'

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీర్లు, న్యాయవాదులు, జర్నలిస్టులు సమాజ నిర్మాతలని లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్యక్షురాలు ఆర్తీ గోయల్ కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌లో ప్రముఖ ఇంజనీర్లు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్తీ గోయల్ మాట్లాడుతూ సమాజం స్థిరంగా ఉండాలంటే ఉపాధ్యాయులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జయ జెందాని, సీనియర్ సభ్యులు గోవర్ధన్‌లతో పాటు పలువురు ఇంజనీర్లు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేడిబావిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను ఆదివారం సీతాఫల్‌మండి మేడిబావి శాఖ గ్రౌండ్‌లో నిర్వహించారు. మేడిబావి ఆర్యసమాజం అధ్యక్షుడు ఎం.ఆర్.రవీందర్, విభాగ్ సమరసత ప్రముఖులు మంగళంపల్లి శ్రీహరిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925వ సంవత్సరంలో విజయదశమి రోజున రాష్ట్రీయ సేవక్ సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ సంవత్సరానికి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్, కె.సుధాకర్, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రైలు ఢీకొని ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చర్లపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 31 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల మధ్య పడి ఉండగా సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.